క్లుప్తంగా

ప్రధానోపాధ్యాయుడికి సత్కారం



కొడవలూరు: తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో వెంకన్నపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తాటిపర్తి వెంకటేశ్వర్లును ఆదివారం ఘనంగా సన్మానించారు. బ్రహ్మోత్సవాల్లో కవితా గానం, తెలుగు సంస్కృతి, తెలుగు భాషాభివృద్ధిపై ప్రసంగించినందుకు గానూ ఆయనకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాతో సత్కరించారు. ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, కార్యక్రమ నిర్వాహకురాలు కొల్లి రమావతి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాక్షి వృద్ధాశ్రమానికి చేయూత



వెంకటాచలం: మండలంలోని గొలగమూడిలోని విశాలాక్షి వృద్ధాశ్రమానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గ్రైండర్, ఫ్యాన్లు, బియ్యం, మందులు వితరణ చేశారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు నరసింహారెడ్డి, అమరావతి కృష్ణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఆశ్రమ నిర్వాహకుడు కోసూరు రత్నంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణయ్యకు నివాళి



కోవూరు (విడవలూరు): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, పౌర హక్కుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు పులి రామకృష్ణయ్య (86) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విడవలూరు మండలం పార్లపల్లిలోని స్వగృహంలో ఆయన భౌతిక కాయానికి సీపీఐ (ఎం) జిల్లా కమిటీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శి వర్గసభ్యులు మోహన్‌రావు, దయాకర్, బడుగు సుబ్బయ్య, గోని దయాకర్ తదితరులు ఉన్నారు.

జ్యోతిష్య శిరోమణి మురళీకృష్ణకు సన్మానం


ముత్తుకూరు: పరమపూజ్య గురూజీ ఎన్‌వీ రాఘవాచారి 110వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో జాతీయ జ్యోతిష్య సదస్సును ఆదివారం నిర్వహించారు. జేకేఆర్ ఆస్ట్రో రీసెర్చ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్‌వీఆర్ఏ రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జ్యోతిష్య శాస్త్రంలో చేస్తున్న సేవలకు గానూ దేశంలోని ప్రముఖ జ్యోతిష్యులను సన్మానించారు. అందులో భాగంగా ముత్తుకూరుకు చెందిన జ్యోతిష్య శిరోమణి మురళీకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు జడ్జి వీ రామసుబ్రహ్మణియన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

తాగునీరివ్వకుండా నిరాకరిస్తున్నారు



ఇందుకూరుపేట: తమ కుటుంబాలకు తాగునీరివ్వకుండా గ్రామస్తులు వెలివేస్తున్నారని గంగపట్నం మజరా టీవీకండ్రిగ గ్రామానికి చెందిన ఓసూరు మల్లికార్జున, సుధా, నక్కా సుబ్బయ్య, శీనయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు విలేకరులకు తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన ఉత్సవాల సందర్భంగా చిన్నపాటి గొడవ నెలకొందన్నారు. అప్పట్నుంచి గ్రామస్తులు తమ నాలుగు కుటుంబాల వారికి మినరల్ వాటర్ ప్లాంట్ నుంచి తాగునీటిని నిరాకరిస్తున్నారని వాపోయారు. స్థానిక దుకాణాల్లో సైతం సరుకులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సమాచారం అందుకున్న ఎస్సై సీహెచ్ వాసు గ్రామానికి చేరుకుని ఆరాతీశారు. కుటుంబాలను వెలివేయడం అమానుషమన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రవరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా బాధితుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్



సందేశమిస్తున్న అబ్రహాం



డానీ హాల్లో ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన భక్తులు

నెల్లూరు(బృందావనం): ఈస్టర్ పర్వదినాన్ని నగరంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. సంతపేటలోని రోమన్ క్యాథలిక్ మిషన్ క్యాథెడ్రల్‌లో బిషప్ మోస్ట్ రెవరెండ్ ప్రకాశం ఆధ్వర్యంలో ప్రత్యేకారాధనలు, ఏబీఎం కాంపౌండ్‌లోని లోన్‌స్టార్ మూడు సర్వీసుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రైల్వేఫీడర్స్ రోడ్డులోని జెమ్స్ ఆఫ్ జీసస్ చర్చిలో ప్రత్యేకారాధనను నిర్వహించారు.

• వీఆర్సీ సెంటర్ సమీపంలోని బాప్టిస్ట్ చర్చి డానీ హాల్లో సూర్యోదయ ఆరాధనను నిర్మల ఎజ్రా, పునరుత్థాన సందేశాన్ని ది లివింగ్ షెపర్డ్స్ గ్లోబల్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ అబ్రహాం అందించారు. నగరంలోని పలు చర్చిల్లో ఈస్టర్ ఆరాధనలను నిర్వహించారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈస్టర్‌ను ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈస్టర్ ప్రాధాన్యాన్ని వివరించారు. అల్పాహారాన్ని రాజారావు ఆధ్వర్యంలో అందజేశారు. ప్రొఫెసర్ క్రిస్టఫర్, మహిళా వాకర్స్ అధ్యక్షురాలు భారతి, ఎలక్ట్ గవర్నర్ శ్రీనివాసులురెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ రాఘవరెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ బలరామయ్యనాయుడు, ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి నజీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



నెల్లూరు(బృందావనం): ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని నుడా చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ పేర్కొన్నారు. ముక్కాల కనకదుర్గ, రాధమ్మ స్మృత్యర్థం పప్పులవీధిలోని పాండురంగ అన్నదాన సమాజంలో వైద్య శిబిరాన్ని జిల్లా అర్బన్ ఆర్యవైశ్య మహిళా విభాగం, నెల్లూరు లయన్స్ ప్రియదర్శిని క్లబ్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్ సహకారంతో ఆదివారం నిర్వహించారు. కార్డియాక్, న్యూరో వైద్యశిబిరాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. అనంతరం 300 మందికిపైగా రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. అపోలో హాస్పిటల్ వైద్యులు వివేకానందరెడ్డి, శశిధర్‌రెడ్డి, హరిత, నిషితారెడ్డి, రఫీ, శ్రావణిరెడ్డి, హిమబిందు, నివేదితరెడ్డిని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీరామ్ సతీష్ సత్కరించారు. అర్బన్ ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు సీతారామారావు, గౌరవాధ్యక్షుడు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సత్యప్రసాద్, శ్రీనివాసులు, శ్రీరామ్ సురేష్, శరణ్‌కుమార్, మురళీకృష్ణ, కార్పొరేటర్ కామాక్షిదేవి, తదితరులు పాల్గొన్నారు.

సాయిదర్బార్‌లో రక్తదాన శిబిరం



నెల్లూరు(బృందావనం): నగరంలోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని మందిర మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి పేర్కొన్నారు. బాలాజీనగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో గల ద్వారకామాయిలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. దాదాపు 60 యూనిట్ల రక్తాన్ని నోవా బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు సేకరించారు. మందిర గౌరవ సలహాదారు రామసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



నెల్లూరు(వేదాయపాళెం): వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయడాన్ని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ వెంకటయ్య అభినందించారు. అంబేడ్కర్ భవన్ వద్ద మాలమహానాడు నేత ఆశిష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. నేతలు వెంకటరమణ, హరికుమార్, రాము, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

12న జాబ్ మేళా



మాట్లాడుతున్న రెహ్మాన్

నెల్లూరు(బారకాసు): కొత్తూరులోని ఎస్సార్ఆర్ ఐటీఐ కళాశాలలో జాబ్ మేళాను చెన్నైకి చెందిన ఇండస్ కంపోజిట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించనున్నారని కళాశాల కరస్పాండెంట్ రెహ్మాన్ తెలిపారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. డిప్లొమా ఆల్ బ్రాంచెస్, ఐటీఐ అన్ని ట్రేడ్లు పూర్తి చేసిన వారు అర్హులని చెప్పారు. ఎంపికైన వారికి నెలకు రూ.16 వేల వేతనం లభించనుందన్నారు. ఆసక్తి గల వారు తమ పేర్లను కళాశాల లేదా 97039 67967 నంబర్‌ను సంప్రదించి ఈ నెల 11లోపు నమోదు చేసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం



53వ డివిజన్లో..



14వ డివిజన్లో..

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జగనన్నే మా భవిష్యత్తు.. జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని నగరంలోని 53వ డివిజన్లో కార్పొరేటర్ సుజాత, సచివాలయ కన్వీనర్లు వెంకటరమణ, శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. వారధి సెంటర్, షుగర్ ఫ్యాక్టరీ, పునరావాస కాలనీ, వెంకటేశ్వరపురం, వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నాగరాజు, విజయ్, వెంకటరవి, ప్రసాద్, ఆదిశేషమ్మ, నాగసుబ్బారెడ్డి, సుప్రజ, సహదేవరెడ్డి, బ్రహ్మారెడ్డి, వెంగళ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జగనన్నే మా భవిష్యత్తు.. జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని 14వ డివిజన్లో కార్పొరేటర్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గృహ సారథులు, పార్టీ నేతలతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి స్టిక్కర్లను అంటించారు.

కార్పొరేషన్లో 'స్పందన' నేడు

నెల్లూరు(బారకాసు): కార్పొరేషన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నామని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సమస్యలపై అర్జీలను అందజేయాలని కోరారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(సెంట్రల్): జెన్‌కో సీఎండీగా బదిలీ అయిన కలెక్టర్ చక్రధర్‌బాబును నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ధనుంజయరెడ్డి మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

చీరల పంపిణీ

నెల్లూరు రూరల్: ఈస్టర్‌ను పురస్కరించుకొని కొత్తూరు పరిధిలోని చంద్రబాబునగర్ బీ బ్లాక్‌లో గల యెహోవా ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలను ఆదివారం నిర్వహించారు. అనంతరం చీరలను పంపిణీ చేశారు. అన్నదానాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పిండి సురేష్, పాస్టర్ తిమోతి, నేతలు రాజేష్, వెంకటేశ్వర్లు, శివ, నాగార్జున్, బ్రహ్మయ్య, రోజా, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురికి పదవులు



అశోక్



ఫణిరాజు

నెల్లూరు(బారకాసు): బీజేవైఎం, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా అశోక్, ఫణిరాజును నియమించారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్‌యాదవ్ ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. తమకు పదవులను ఇవ్వడంపై వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

హియరింగ్ హ్యాండీక్యాప్డ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కుమార్



నెల్లూరు(వేదాయపాళెం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్, అమరావతి రాష్ట్ర అధ్యక్షుడిగా జిల్లాకు చెందిన కుమార్‌ను ఎన్నుకున్నారు. అమరావతిలో నిర్వహించిన కార్యవర్గ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా కుమార్‌ను ఏకగ్రీవంగా మూడోసారి ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి రంజిత్‌కుమార్ తెలిపారు. బధిరుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

ఘనంగా పురమందిర సంస్థాపక దినోత్సవం



శారదామణికి సత్కారం

నెల్లూరు(బృందావనం): నగరంలోని రేబాల లక్ష్మీనరసారెడ్డి పురమందిర 108వ సంస్థాపక దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత అధికారి పెంచలరెడ్డి హాజరయ్యారు. సంగీత విద్వాంసురాలు బాలార్క శిష్య బృందంతో సంగీత విభావరి, నృత్య గురువు సురభి గాయత్రి గురుకృప కళాక్షేత్ర విద్యార్థినులతో శాస్త్రీయ నృత్య విభావరిని జరిపారు. అనంతరం కళాకారిణి శారదామణిని సత్కరించారు. కార్యక్రమంలో టౌన్‌హాల్ మేనేజింగ్ ట్రస్ట్ సెక్రటరీ జేఎస్ రెడ్డి, సభ్యులు విజయకుమార్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వివేకానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

పొదలకూరు : మండలంలోని యర్రబల్లి గ్రామంలో ఆదివారం ఇరువర్గాల మధ్యన ఘర్షణ నెలకొంది. ఇరువర్గాల వారు పరస్పరం దాడులు చేసుకోవడడంతో పలువురు గాయపడ్డారు. పొలానికి సాగునీరు పెట్టే విషయంలో తన కుమారుడు శీనయ్యపై హనుమంతు, హజరత్తమ్మ కర్రతో దాడి చేసి గాయపరిచినట్టు వెంకటస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే అంజయ్య సాగునీటి విషయంలో తన కుమారుడు హనుమంతుపై వెంకటస్వామి, శీనయ్య, వెంకటరమణమ్మ ఇనుపరాడ్‌తో దాడిచేసి గాయపరిచారని ఫిర్యాదు చేశారు. ఎస్సై ఎస్‌కే కరిముల్లా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్పీని కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్



నెల్లూరు సిటీ: ఎస్పీగా పనిచేస్తూ బదిలీ అయిన విజయారావును జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఏపీ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, డీఆర్ ఉత్తమ హోటల్ అధినేత ధనుంజయరెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. శాలువా కప్పి ఆయన్ను సత్కరించారు.

దశలవారీ ఆందోళనలకు ప్రణాళికలు



మాట్లాడుతున్న పెంచలనరసయ్య

నెల్లూరు(వేదాయపాళెం): వీఆర్ఏలకు కనీస వేతనంగా రూ.26 వేలను ఇవ్వాలని కోరుతూ దశలవారీగా ఆందోళలకు ప్రణాళికలను సిద్ధం చేశామని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు పెంచలనరసయ్య పేర్కొన్నారు. జేమ్స్ గార్డెన్‌లోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. నిరవధిక సమ్మెను జూన్ మొదటి వారంలో చేపట్టనున్నామని పేర్కొన్నారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బయ్య, భాస్కర్, చెంచయ్య, ఓబులేసు, చంద్ర, సీతమ్మ, బాషా, శ్రీను, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు



హాజరైన వైద్యులు, ప్రజాసంఘాల కార్యకర్తలు

నెల్లూరు(అర్బన్): ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని ప్రోగ్రెసివ్ డాక్టర్స్ ఫోరమ్ రాష్ట్ర నేత డాక్టర్ లింగారెడ్డి పేర్కొన్నారు. ప్రజారోగ్యం – సవాళ్లు – పరిష్కారాలు అనే అంశంపై రాష్ట్ర స్థాయి సావనీర్‌ను హరనాథపురంలోని జెటీట్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. వైద్య రంగానికి జీడీపీలో ఐదు శాతం నిధులను కేటాయించాలని కోరారు. మందుల ధరలను ఇష్టానుసారంగా పెంచుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించరాదన్నారు. నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రమణయ్య, కామేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పొన్నవాహనంపై వేణుగోపాలుడు



నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు పొన్నవాహనంపై ఆదివారం దర్శనమిచ్చారు. ఉదయం ముసుగులసేవ ఉత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఉభయకర్తలుగా వాసుదేవ్, వెంకటస్వామి, నరసింహారావు, శ్రీనివాసులు, రామారావు దంపతులు వ్యవహరించారు. ఈఓ చంద్రశేఖర్‌రావు, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ చంద్రమౌళిరెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

కనులపండువగా పుష్పయాగం



నెల్లూరు(బృందావనం): నగరంలోని శబరి శ్రీరామ క్షేత్రంలో కోదండరామస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు పుష్పయాగంతో ముగిశాయి. భక్తులు విశేషంగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మీనాక్షి నృత్యాలయానికి చెందిన బృందం ప్రదర్శించిన నృత్యాంజలి ఆకట్టుకుంది. ఉభయకర్తలుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు వ్యవహరించారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



నెల్లూరు(బృందావనం): సంతపేటలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన దవనోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఉభయకర్తగా సత్యనారాయణ వ్యవహరించారు. ఈఓ దర్గయ్య, మహేష్ పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో తీర్థవాది



నెల్లూరు(బృందావనం): నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో తీర్థవాది, ధ్వజావరోహణను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉభయకర్తలుగా సుధీర్, సాయిరామకుమారి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, ఈఓ నవీన్‌కుమార్ పర్యవేక్షించారు.

మీనాక్షి సుందరేశ్వరుడికి పూజలు



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో గల మీనాక్షి సుందరేశ్వరస్వామికి అభిషేకాలు, పూజలు, తదితరాలను నిర్వహించారు. స్వామివారు విశేష పుష్పాలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పెంచలరెడ్డి, పద్మావతమ్మ దంపతులు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ రత్నం జయరామ్, ఈఓ వెంకటశ్రీనివాసులురెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

అశ్వవాహనంపై కోదండరామస్వామి

నెల్లూరు(బృందావనం): ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని కోదండరామస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో స్వామివారు అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. గంగాళ తిరుమంజనాన్ని మధ్యాహ్నం నిర్వహించారు. ఉభయకర్తలుగా రామచంద్రారెడ్డి, ధనలక్ష్మి దంపతులు వ్యవహరించారు.

భక్తిశ్రద్ధలతో విశేషార్చన

నెల్లూరు(బృందావనం): బారకాస్‌లోని శ్రీరామ మందిరంలో విశేషార్చనను వేడుకగా నిర్వహించారు. ఉభయకర్తలుగా శేషయ్య, నాగభూషణమ్మ దంపతులు వ్యవహరించారు. మందిర కమిటీ సభ్యులు హనుమంతరావు, సత్యనారాయణ పర్యవేక్షించారు.

ప్రగతి చారిటీస్‌కు మిక్సీ వితరణ



నెల్లూరు(సెంట్రల్): ఈస్టర్‌ను పురస్కరించుకొని నగరంలోని ప్రగతి చారిటీస్‌లో ఉన్న వారికి పౌష్టికాహారాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. అనంతరం మిక్సీని వితరణ చేశారు.